




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 1 జూన్ 2025 : పేజీలు 9


# తిరంగా ర్యాలీలో ఐక్యత చాటిన జాతీయ వాదులు



పలువురు నేతలు ప్రసంగించారు.

- ఎంపీలు డాక్టర్ లక్ష్మణ్ డాక్టర్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- జై భారత్ జై కిసాన్ నినాదాలతో బాలాపూర్ చౌరస్తాలో బిజెపి కార్యకర్తలు



ర్యాలీతో హోరెత్తించిన బిజెపి కార్యకర్తలు.

**బాలాపూర్ మేజర్ న్యూస్(మే 31):** ఉగ్రవాదులపై మోడీ ఆపరేషన్ సింధూరి చూసి ప్రపంచ మంతా భారత్‌ను కీర్తిస్తుంటే కాంగ్రెస్ పార్టీకి కడుపు మండు తుందని పార్లమెంటు సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని భారతీయ జనతా పార్టీ మీర్ పేట్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఆపరేషన్ సింధూర్ లో విజయం సాధించిన నేపథ్యంలో రెండు కార్పొరేషన్లలో నూతన అధ్యక్షుల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ కాకతీయ స్కూల్ నుండి బాలాపూర్ చౌరస్తారకు మువ్వన్నెల జెండా రెపరెపలాడుతూ జై హింద్, జై భారత్, జై కిసాన్ నినాదలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... దేశభద్రత కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, దేశంలో ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... ఇక్కడ ఉన్న దాదాపు 20వేల రోహింగ్యాల వల్లనే దేశానికి అసలైన ముప్పు.. ఉందని, వారిని వెంటనే భారత్ దేశం నుంచి పంపించాలని కోరారు. ఆపరేషన్ సింధూర్ విజయం నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదులను ఊచ కోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు ప్రశంసలు తెలుపుతున్న సందర్భంగా శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, వీర కర్ణ రెడ్డి, బిక్షపతి చారి, ముఖేష్ ముద్రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనందంగా ఉందని రాజ్యసభ సభ్యులు జాతీయ ఓబీసీ మోర్చ మిగతా 2లో




# టిడబ్లుజెఎఫ్ ఆమనగల్లు బ్లాక్ అధ్యక్షులుగా దర్వ్యాల శంకర్


నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులుగా ఎంపికైన శంకర్, నరేష్, యాదగిరిలు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 31): ఆమనగల్లు పూర్వపు పంచాయతి సమితి పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల,తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన వివిధ దినపత్రికల జర్నలిస్టులు శుక్రవారం కడ్తాల్ మండలం మైసిగండిలో తెలంగాణ వర్కింగ్‌జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘం ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమనగల్లు బ్లాక్ స్థాయి టిడబ్లుజెఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షులుగా తలకొండపల్లి మండల వార్త రిపోర్టర్ దర్వ్యాల శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఆమనగల్లు దిశ రిపోర్టర్ నరేష్‌నేత, కోశాధికారిగా మాడ్గుల నవతెలంగాణ రిపోర్టర్ చాట్ల యాదగిరిలతో పాటు గౌరవాధ్యక్షులుగా రాచాలపల్లి నర్సింహ్మ ( సూర్య- మాడ్గుల), ఉపాధ్యక్షులుగా అనిమిగారి చంద్రశేఖర్ (సూర్య - ఆమనగల్లు) హాఫీజ్ ( సాక్షి - మాడ్గుల) పాత్లావత్ లక్ష్మణ్ నాయక్ ( సూర్య-కడ్తాల్) సంయుక్త కార్యదర్శులుగా చప్పిడి తిరుపతయ్య (సూర్య- తలకొండపల్లి) వల్లబుదాస్ తిరుపతయ్య గౌడ్ ( వార్త- కడ్తాల్, ప్రచార కార్యదర్శిలుగా కోరె రవి ( న్యూ ఎక్స్‌ప్రెస్) గణేష్,( క్యూ న్యూస్) సహాయ కార్యదర్శిగా కాలె శేఖర్ (తలకొండపల్లి) కార్యవర్గ సభ్యులుగా తూర్పు శ్రీను (తలకొండపల్లి) అజీమ్ (విశాలాంధ్ర - ఆమనగల్లు) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా టిడబ్లుజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మసున ఆనంద్‌కుమార్ ( సాక్షి - ఆమనగల్లు), జిల్లా కమిటీ సభ్యులుగా యూనూస్ (నవతెలంగాణ- ఆమనగల్లు) కోట్ల వెంకటేష్ (వార్త - ఆమనగల్లు) సిరుసవాడ చంద్రశేఖర్ ప్రజాపతి (వార్త రంగారెడ్డి అర్బన్) లను ప్రతిపాదిస్తున్నట్లు సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడబ్లుజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైల సైదులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు టిడబ్లుజెఎఫ్ నిర్వీరామంగా క ఋషిచేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నూతన కమిటీ అధ్యక్షుడు దర్వ్యాల శంకర్, ప్రధాన కార్యదర్శి నరేష్‌లు మాట్లాడుతూ...

జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, ఆత్మగౌరవం కోసం శాకశక్తుల కృషి చేస్తామన్నారు. అనంతరం నూతన కమిటీని జిల్లా నాయకులు శేరిబాయి గణేష్, రఘుపతి, సిలివేరు సురేష్, మైల సైదులు, శ్రీనివాసచారి, చంద్రశేఖర్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యులు దేవేందర్, జిల్లా నాయకులు, ఆమనగల్లు పూర్వపు పంచాయతి సమితి పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ దినపత్రికల్లో పనిచేస్తున్న రిపోర్టర్లు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న టిడబ్లుజెఎఫ్ జిల్లా నాయకులు

# పొంగుతున్న మురుగు

- అస్తవ్యస్తంగా శ్రీరామకాలనీలో డ్రైనేజి వ్యవస్త
- ఇబ్బందులు పడుతున్న ప్రయానికులు
- చర్యలు చేపట్టాలంటున్న స్తానికులు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 31):** జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో రోడ్లపై డ్రైనేజీ మురుగు పొంగుతూ అస్తవ్యస్తంగా మారింది. దీంతో ప్రయాణికులు, పాదాచారులు నాన ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ మురుగు రోడ్డుపై పారడంతో దుర్గంధంతో, దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీ ప్రధాన రహదారి కావడంతో ఇక్కడ రోజుకు వేలమంది ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. ఇలా డ్రైనేజీ నీరు రోడ్లపై పారడంతో అటు ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్నారు. ఇటీవలే కొత్త రోడ్లు వేసిన ఫలితం లేకుండా పోయిందని స్థానిక ప్రజలు అధికారులపై పలు విమర్శలు చేస్తున్నారు. కొత్త రోడ్లు వేసినందుకు సంతోషపడాలో ఇలా డ్రైనేజీ నీరు పొంగుతున్నందుకు నిరాశ చెందాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నామంటున్నారు ప్రజలు. మున్సిపల్ అధికారులు చొరవచూపి వెంటనే డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




# ప్రతి విద్యార్థి సర్కారు బడుల్లో చదివేళ చుడాలి

- ఎంఈఓ నర్సింగ్ రావు
- అవసరం ఉన్న పార్యపుస్తకాలు 21.603
- వచ్చిన పార్య పుస్తకాలు 20.378

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (మే 31):** ప్రతి విద్యార్థి సర్కారు బడుల్లో చదివేళ ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్ రావు అన్నారు. అదివారం మారేపల్లి కస్తూరిభాగంధీ గురుకుల పాఠశాలతో పాటు పలు ఉన్నత పాఠశాలలకు పార్య పుస్తకాలను పంపిణి చేయడం జరిగిందన్నారు. మండలంలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు 21, 603 పుస్తకాలు అవసరం ఉండగా ప్రభుత్వం 20, 378 పార్యపుస్తకాలను ప్రభుత్వం అందచేయడం జరిగిందన్నారు. జూన్ 12వ తేది బడిబాట తెరచిన రోజున ప్రతి విద్యార్థికి పార్యపుస్తకాలు అందేల చుడాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎంఈఓ తెలియచేశారు. ప్రస్తుతం 7, 8 తరగతుల హిందీ బుక్, 4వ తరగతి తెలుగు బుక్ రాలేదన్నారు. అదేవిదంగా ఏక రూప దుస్తులను కూడ అదే రోజు అందచేయడం జరుగుతుందన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయుడు పాల్గోని బడి భయట ఉన్న పిల్లలను బడిలో చేర్చేల చర్యలు తీసుకోవాలని కోరారు. పార్య పుస్తకాలతో పాటు నోట్ బుక్లు కూడ ఉచితంగా ఉందచేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడ అన్ని వసతులు, అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇందుకు గ్రామ ప్రజలు కూడ సహకారం ఉండాలని ఎంఈఓ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ సీ సిబ్బంది కృష్ణ, గురువప్ప తదితరులు పాల్గోన్నారు.



## తిరంగా ర్యాలీలో ఐక్యత చాటిన

# జాతీయ వాదులు

**మొదటిపేజీ తరువాయి...** అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ కొనియాడారు. వీర జవాన్లకు మద్దతుగా వారికి సంఘీభావం తెలపడం పార్టీలకతీతంగా భారత్ దేశ పౌరులున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మాజీ అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, జిల్లా నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ల నాయకులు, వివిధ క్షేత్రాల నాయకులు జాతీయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై భారత్ జై కిసాన్ నినాదాలతో బిజెపి కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి వంద రోజుల

# కార్యాచరణ ప్రణాళిక సిద్ధం

**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 31) :** ఆమనగల్ మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధి కోసం వందరోజుల కార్య చరణ ప్రణాళిక సిద్ధం చేసినట్టు ఆమనగల్లు మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అయిన జూన్ 2వ తేదీ నుండి ఒక మార్పు - అభివృద్ధికి మలుపు అనే నినాదంతో పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, ఆర్థిక అభివృద్ధి, వనమహోత్సవం భువన్ యాప్ లో అసైన్మెంట్ కానీ ప్రాపర్టీస్ లను ని అప్డేట్ చేయడం, ఆన్లైన్ కానీ టాప్స్ ఆన్లైన్ చేయడం ఇంకా మున్సిపాలిటికి సంబంధించి పెండింగ్ సమస్యలు ఇతర సమస్యలేవైన ఉంటే గుర్తించి వాటి పరిష్కారంను వంద రోజుల ప్రణాళికలో చేర్చడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా మొదటి రోజు 8.30 గంటలకు జెండా ఆవిష్కరణ చేసి మున్సిపల్ కార్యాలయం నుండి జాతీయ రహదారి వరకు ర్యాలి నిర్వహించబడు తోందని. ఇట్టి కార్యక్రమానికి తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్జీవో లు, పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కమిషనర్ శంకర్ కోరారు.

## ఈనెల 3 నుంచి 16 వరకు

# భూభారతి రెవెన్యూ సదస్సులు

**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 31 ):** భూభారతి రికార్డ్స్ ఆఫ్ రైట్ ఇన్ ల్యాండ్ 2025 లో భాగంగా రెవెన్యూ సదస్సుల వివరాలను శనివారం వెల్లడించారు తహసిల్దార్ లలిత ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి జూన్ 16వ తేదీ వరకు మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత సమస్యల కొరకై జూన్ 3న రాముసుంతల, 4న కోనాపూర్, 5న వితాయిపల్లి, 7న చెన్నంపల్లి, 9, 10 న జంగారెడ్డిపల్లి, మేడిగడ్డ, ముర్తుజపల్లి, 11న సింగంపల్లి, 12న పోలేపల్లి, 13న శెట్టిపల్లి, 16న ఆకుతోటపల్లిలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసిల్దార్ లలిత కోరారు.

## విధి నిర్వహణలో ప్రజల హృదయాలు గెలచారు

## పదవీ విరమణ సభలో వక్తలు



పదవి విరమణ సభలో ఉపేందర్ రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 31):** సగటు ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనే అంశం సాధారమని, విధి నిర్వహణలో వారు చేసిన సేవలో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. శనివారం కేశంపేట మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉపేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. పదవి విరమణ కార్యక్రమంలో బాగంగా ఆయన విధి నిర్వహణలో చేసిన సేవలను గుర్తు చేసుకుని కొనియాడారు. ఉపేందర్ రెడ్డి తన బాద్యతను విస్మరించకుండా ప్రజలకు సేవ అందించి వారి మనసులు దోచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాతమిక ఆరోగ్య కేంద్ర వైద్యాదికారి డాక్టర్ నిఖిత, ఇంచార్జి ఎండిడివో కిష్టయ్య, పలు శాఖల అదికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎరువులు విత్తనాల జాడేది?


▸▸ సాగుకు సిద్ధమైన రైతన్నలు ▸▸ మార్కెట్‌లో అధిక ధరలకు ఎరువుల విక్రయం



పెద్దేముల్‌లో మూత బడిన ఆగ్రోస్ కేంద్రం (ఫైల్ ఫోటో).

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 31):** పది రోజుల నుండి అడప దడప కురుస్తున్న అకాల వర్షాలు కురియడంతో ఖరీఫ్ సాగుకు రైతన్నలు సిద్ధమైతున్నారు. ఇప్పటికే పంట పోలాలను శుద్ధి చేసి సిద్ధం చేసుకున్నారు. భారీ వర్షం కురిస్తే విత్తనాలు విత్తేందుకు సన్నద మవుతున్నారు.కాని నేటి వరకు పెద్దేముల్ మండలంలో ప్రభుత్వం నుండి ఎరువులు, విత్తనాల జాడలేదు. ఎరువులు, విత్తనాల సమస్య ఈ ఏడాది కూడ ఇబ్బందులు వచ్చే టట్లు కనబడుతుందని పలు గ్రామాల రైతులు అంటున్నారు. దానితో తోడు గ్రామాలల్లో రైతులకు ఏలాంటి అవగాహణ కార్యక్రమాలు కూడ ఏర్పాటు చేయలేదు.గత వారం రోజుల క్రితం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు వేధికల్లో ఏర్పాటు చేసిన రైతుల వద్దకే శాస్త్రవేతలు కార్యక్రమం కూడ నామ మాత్రంగా కొనసాగిందని పలు గ్రామాల రైతులు అంటున్నారు.గత ప్రభుత్వంలో రైతులు విత్తనాలు ప్రారంభం కంటే నెల రోజుల ముందు అప్పటి ప్రభుత్వం గ్రామాలల్లో రైతులకు అవగాహణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి రైతులకు సబ్సిడీపై విత్తనాలతో పాటు ఎరువులు సిద్ధంగా ఉంచేది. ఈ ప్రభుత్వంలో కనీసం రైతులను పలకరించే వారు లేరని రైతన్నలు మండిపడుతున్నారు. మంచిరకం వంగడాలను విత్తితే దిగుబడి ఆశించిన స్థాయిల్లో ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.కాని మంచి విత్తనాల జాడ మండలంలో లేనిది ఏ విత్తనాలు విత్తుకోవాల్లో అర్థం కావడం లేదని నాగులపల్లి, పెద్దేముల్, మంబాపూర్, తట్టేపల్లి, ఇందూరు, గొట్లపల్లి, జనగాం, మారేపల్లితో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. అధిక దిగుబడి నిచ్చే వితక్తనాలు నాణ్యమైన విత్తనాలు నేడు రైతులకు అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. మార్కెట్లో విక్రయాలు చేసే విత్తనాలకు ఎందరో రైతులు ప్రతి ఏటా నష్టాల పాలవుతున్నా, కనీసం కనికరించే వారు లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. కాని ఏ ప్రభుత్వం రైతులకు ఏలాంటి ఏ న్యాయం చేయడం లేదు.

ఖరీఫ్‌లో రైతులు ఏలాంటి విత్తనాలు, ఎరువుల కోరత లేదని చెప్పడం తప్ప , అది ఎక్కడ అమలు కావడం లేదని రైతులు అంటున్నారు. ప్రభుత్వం విత్తనాలను పంపిణి చేసిన అవి విత్తనాలు నాటిన తరువాత అందుతున్నాయని అంటున్నారు. ప్రతి ఏటా వ్యవసాయ, పోలీస్ అధికారులు నకిలి విత్తనాలు విక్రయాలు చేయరాదని, అధిక ధరలకు ఎరువులు విక్రయాలు చేయరాదని అధికారులు చెబుతున్నా మండలంలో ఎక్కడ అమలు కావడం లేదు. యూరియ బస్తాను రూ.270లకు విక్రయాలు చేయాలి. కాని రూ.320 నుండి రూ.330 వరకు బహిరంగంగా విక్రయాలు చేస్తున్నారు. అయిన వ్యవసాయ అధికారులు తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు అంటున్నారు. ఎక్కువ ధరలకు విక్రయాలు చేయరాదని, బిల్లులు ఇవ్వాలని ప్రశ్నిస్తే ఆ రైతులు ఎరువులు ఇవ్వడం లేదు. ఎరువుల దుకాణాల్లో స్టాక్ ఉన్నా ఆసాములకు ఇవ్వాలంటు ఎరువుల దుకాణాల యజమానులు అధిక ధరలకు ఇతరులకు విక్రయాలు చేస్తున్నారు. ఈ తతంగం గత మూడేళ్ల నుండి కొనసాగుతున్న అరికట్టె వారు లేరని పలు గ్రామాల రైతులు అంటున్నారు.ఓ యూరియ బస్తా వద్ద సుమారు రూ.40 నుండి, రూ.50 వరకు దండుకుంటున్నారని రైతులు అంటున్నారు. అంతేగాకుండా రైతులకు అవసరం ఉన్నా పత్తి ఫ్యాకీట్లను కూడ కొంత మంది ఎరువుల దుకాణాల యజమానులు ఆసాముల ఇండ్ల వద్ద స్టాక్ చేసి , కొరత ఉందని అధిక ధరలకు విక్రయాలు చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని రైతులు గుర్తు చేస్తున్నారు.


విత్తనాలు వేయడానికి సిద్ధం చేసిన భూములు

**ఆగ్రోస్‌ను అందుబాటుల్లోకి తీసుకరావాలి...**

గతంలో మండల కేంద్రంలో ఆగ్రోస్ ద్వార ఎరువులు, విత్తనాలు , చేతి పంపులు సబ్సిడీపై సరఫరా చేసేది. ఏడాది పాటు ఎరువులు సిద్ధంగా ఉంచేది. అది మూత బడటంతో విత్తనాలు, ఎరువుల సమస్య అంతుపట్టడం లేదు. పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం వారు ఎరువులు తీసుకోస్తామని చెబుతున్నా, వారు ఎప్పుడు తీసుకవస్తారో తెలియడం లేదని పలు గ్రామాల రైతులు అంటున్నారు. మార్కెట్లో ఎక్కువ ధరలకు విక్రయాలు చేయడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.10 కిలో మీటర్ల దూరంలో ఉన్నా తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వార ఎరువులు అందుబాటుల్లో ఉన్నా, ఈ ప్రాంత రైతులకు వారు ఇవ్వడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి తట్టెపల్లి ప్రాథమిక సహకార సంఘం ద్వార పంపిణి చేస్తున్న ఎరువులను, పెద్దేముల్ మండల కేంద్రంలో గోదాం ఏర్పాటు చేసి రైతులకు అందచేయాలని పలు గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మండలంలో సుమారు ప్రతి ఏటా రెండు వేల మెాట్రిక్ టన్నుల యూరియ, డీఏపీ, పోటాష్, 20:20, కాంప్లెక్స్‌తో పాటు పలు రకాల ఎరువులు అవసరం ఉంటుందని గత వ్యవసాయ శాఖ అధికారులు తెలియచేశారు.ఈ ప్రాంతంలో 100కు 100శాతం రైతులు వ్యవసాయంపై ఆధార పడి ఉన్నారు.ఇక్కడ సుద్ధ కర్మగారాలు ఉన్నా, ఇతర రాష్ట్రాల నుండి కూలీలు వస్తారు.

### ఆగ్రోస్ కేంద్రంను ఏర్పాటు చేయాలి...



పెద్దేముల్ మండల కేంద్రంలో ఆగ్రోస్ కేంద్రం ఏర్పాటు చేయాలి. సమయానికి ఎరువులు, విత్తనాలు అందక ఇక్కడి రైతులు తాండూరు లేదా వికారాబాద్ ప్రాంతాలకు వెళ్లి విక్రయాలు చేయాల్సి ఉంది.దీంతో సమయం వృధా కావడంతో పాటు ఎక్కువ ధరలకు విక్రయాలు చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏటా పాలకులకు, అధికారులకు విన్న వించిన ఫలితం లేదు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, మండల కేంద్రంలో ఆగ్రోస్ కేంద్రంను త్వరల్లో ప్రారంభం చేయాలి.

**నషీర్ మండల మాజీ కో–అక్షన్ సభ్యుడు**

### పీఏసీఎస్ ద్వార ఎరువులు అందచేయాలి ...



పెద్దేముల్ మండల కేంద్రంలో తట్టెపల్లి రైతు సేవా సహకార సంఘం ద్వార రైతులకు ఎరువులు అందచేయాలి.అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయాలు చేయకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం సబ్సిడిపై విత్తనాలు అందేల చర్యలు తీసుకోవాలి. అప్పుడే రైతుకు న్యాయం జరుగుతుంది.గత రెండేళ్ల నుండి విత్తనాలు, ఎరువులు సమయానికి అందక నానా ఇబ్బందులు పడుతున్నాం. రైతుల గోసను ప్రభుత్వం గుర్తించాలి.

**శ్రీనివాస్‌రెడ్డి రైతు పెద్దేముల్**

# అమ్మో... ఈ నెల జూన్

◆ ఈ మాసంలో అన్నింటికీ అధనపు భారం ◆ పెట్టుబడులు ప్రారంభం ◆ సాగు పనుల్లో రైతులు బిజీబిజీ ◆ ఓ వైపు పిల్లల చదువులు... మరోవైపు పంటలకు పెట్టుబడి ◆ రైతులకు పెట్టుబడుల భారం ◆ పేద, మధ్యతరగతి కుటుంబాల్లో గుబులు


**జూన్ మాసం ప్రారంభమైందంటేనే సామాన్య, మధ్య తరగతి కుటుంబాలలోని ప్రజల గుండెలు గుబేల్మంటున్నాయి.. ఈ మాసంలో ప్రతి ఒక్కరికీ అధనపు భారం ఉంటోంది. ఓ వైపు పిల్లల చదువులకు ఫీజులు, నోట్ బుక్స్, యూనిఫాం... మరోవైపు రైతులకు పెట్టుబడులు.. దుక్కులు దున్నడం, విత్తనాల కొనుగోలు ఇలా అన్నింటికీ వేలల్లో ఖర్చులు చుట్టుముడతాయి.. అప్పుల కోసం పరుగులు తీయడం.. ఆ అప్పులు తీర్చేందుకే ఏడాదంతా కష్టపడడం ఇలా సామాన్యులకు జూన్ నెల ఒక సవాల్ గా మారనుంది. ఇప్పటికే కొందరు రైతులు దుక్కులు దున్ని తొలకరి వానల కోసం ఎదురుచూస్తుండగా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాల సిబ్బంది ఇంటింటికీ తిరిగి మా విద్యా సంస్థల్లో చేరండి అంటూ విద్యార్థులు ఉన్న ఇండ్లను జల్లెడ పడుతున్నారు.**




**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 31) :** బడి బాటలో....! మరికొన్ని రోజుల్లో బడిగంట మోగనుంది. ఇన్నాళ్లు ఆటపాటల్లో మునిగిన విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. జూన్ 12న పాఠశాలలు తెరుచుకోవడంతో తల్లిదండ్రులలో టెన్షన్ మొదలవుతుంది. పిల్లలను బడిలో చేర్చడం, ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, ట్రంకు పెట్టెలు, బ్యాగులు, ఇతర సామాగ్రి కొనుగోలు, రవాణా చార్జీల వంటివి ఉంటాయి. వీటికి వేలాది రూపాయలు చెల్లించాలి. మరోవైపు ప్రవేట్ పాఠశాలలు, కార్పొరేట్ స్కూళ్లలో అడ్డు అదుపు లేకుండా పెరిగిన ఫీజులను చూసి తల్లిదండ్రులు దడుసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లలో ఎల్.కే.జీ విద్యార్థులకే రూ.15 వేలు వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం మొదటి చెల్లించవలసి ఉంటుంది. తమ పిల్లలకు ఏది తక్కువ కాకూడదనే భావంతో వస్తువుల ఖరీదు ఎంతైనా సరే కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్లో షూలు, పుస్తకాలు, బ్యాగులు ఇలా అన్ని రకాల వస్తువుల ధరలు పెరగడం తల్లిదండ్రులకు భారంగా మారింది. ఇంకా పుస్తకాల ధర చూస్తే మతి పోవాల్సిందే. ఎల్.కే.జీ, యూకేజీ పిల్లలకు రూ. 3 వేలకు తగ్గకుండా నోట్ బుక్స్, పుస్తకాలకు ఖర్చవుతాయి. ఇవన్నీ చూసి తల్లిదండ్రులు ఇప్పుడే చదువుల ఖర్చు లెక్కలేసుకుంటున్నారు.

**రైతులకు పెట్టుబడుల భారం..:**

జూన్ నెల వచ్చిందంటే రైతులపైనా భారం ఉంటుంది. ఈ సమయంలో వ్యవసాయ పనులు ప్రారంభమవుతాయి. ఇప్పటికే తొలకరి వర్షాలు కురవడంతో రైతులు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వీటితో పాటు దున్నకాలు, కూలీలు తదితర ఖర్చులు ఉంటాయి. మొత్తంగా సీజన్ ప్రారంభంలో ఎకరాకు కనీసం రూ.20 వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. చేతిలో చిల్లి గవ్వ లేకుండా సాగు ప్రారంభించిన రైతులు పెట్టుబడి డబ్బుల కోసం బ్యాంకులు, వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు విత్తనాలు, ఎరువుల ధరలు ఈ ఏడాది అమాంతంగా పెరగడం రైతులకు మరింత భారంగా మారనుంది.




**PASSPORT LOST**


**I, VUMMADI RAMA SWAMY,** S/o. VUMMADI BHEEMAIAH, R/o H.No. 4-300/43/A, Surya Nagar, Annojiguda, Pocharam Municipality, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist, T.G. I Lost my pass-port no:F5540822, while travelling by RTC Bus from Annojiguda to Narapally Mjr Square. if anybody found Plz Contact

**Cell:90108 18312**

# ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి

▸▸ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

▸▸ మంచాలలో ఘనంగా గంగమ్మ, పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవం



మంచాల గ్రామంలో గంగమ్మ, పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి తదితరులు

**మంచాల, మేజర్ న్యూస్ (మే 31) :** ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం గంగమ్మ, పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే తనయుడు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూజ కార్యక్రమం అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ధైవ చింతన కలిగి ఉండాలని, గంగమ్మ, పెద్దమ్మ తల్లి కృపకటాక్షాలు గ్రామస్థులతో పాటు, నియోజకవర్గంలోని ప్రజలందరిపై ఉండాలని ఆ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. గంగమ్మ, పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అద్యక్షుడు రాంరెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు విష్ణువర్దన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్, మాజీ ఎంపిటిసి ఎడ్మ నరేందర్ రెడ్డి, కావలి శ్రీనివాస్, నాయకులు బుగ్గరాములు, రావుల మల్లేష్, ఎండీ వాజీద్, మాదగోని జంగయ్య గౌడ్, రావుల శ్రీనివాస్, జెనిగె కొమురయ్య, గజ్జి ఐలయ్య యాదవ్, జైపాల్ రెడ్డి, ముదిరాజ్ కుల పెద్దలు, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీకి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

# అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

▸▸ సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 31): అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. శనివారం కందుకూరు సెక్టార్‌లోని అంగన్‌వాడీ టీచర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంగన్‌వాడీలు చాలిచాలని జీతాలతో ఉద్యోగాలను 26 సంవత్సరాలు ఉద్యోగ భద్రత లేకుండా కొనసాగుతున్నారని అన్నారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం 26 వేల రూపాయల వేతనం చెల్లించాల్సి ఉండగా, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. పని భారాన్ని పెంచుతూ కార్మికుల యోగక్షేమాలు పట్టనట్టుగా వ్యహరిస్తున్నారని తెలిపారు. 29 చట్టాలను నిర్వీర్యం చేస్తూ లేబర్ పేరుతో కార్మికుల జీవితాలతో అటలాడుకుంటున్నారని పేర్కొన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు ఐక్యమత్యంతో కార్మిక వ్యతిరేక విధానానికి అనుగుణంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రాధిక, సరస్వతి,దేవి,రాణి,కల్పన, సరళ, కవిత, అమృత తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడిని అరికట్టాలి

– ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి చందు



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 31) :** ఫీజుల దోపిడిని అరికట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి మాల చందు డిమాండ్ చేశారు. శనివారం ఎస్‌ఎఫ్‌ఐ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలో అక్రమంగా ఫీజుల దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పోరేట్ పాఠశాలలను నిషేదిస్తామని గొప్పలు చెప్పారని ఈసందర్భంగా గుర్తు చేశారు. చేవెళ్లలో పుట్టగొడుగులా అనుమతి లేకుండా సీబీఎస్‌ఈ, కరిక్యూలమ్, ఈ టెక్నో, ఒలంపియాడ్ పేరుతో పాఠశాలలు ఏర్పాటు చేస్తున్న జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని మండిపడ్డారు. ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, షూ, బెల్ట్ పాఠశాలల్లోనే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు 25శాతం ఉచిత విద్య అందించాలన్నారు. ప్రభుత్వం ఫీజుల దోపిడి, ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకుంటే ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన

కమిషనర్ వాణి




**మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే31):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని మున్సిపల్ కమీషనర్ వాణీ అన్నారు. శనివారం ప్రణాళిక జూన్ 2 నుండి 10 సెప్టెంబర్ 2025 వరకు నిర్వహించుటకు తుక్కుగూడ పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ వాణి అధ్యక్షతన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అవగహన సమావేశం అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ...

ఒక మార్పు– అభివృద్ధికి మలుపు' అనే నినాదంతో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వృద్ధి, తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా పురపాలక సంఘ ఆటోలకు అందించడం, బహిరంగంగా మల మూత్ర విసర్జన చేయకుండా పబ్లిక్ టాయిలెట్స్ వాడటం వన మహోత్సవం లో భాగంగా చెట్లు నాటుట, మన పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన, పురపాలక సంఘ పారిశుధ్య సిబ్బందికి వైద్య పరిక్షలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఉంటాయాని, వచ్చే నెల 2వ తేదిన రోజున ఉదయం 10 గంటలకు ర్యాలీ ఉంటుందని, ర్యాలీ లో రాజకీయ నాయకులు, విద్యా వేత్తలు, పెద్దలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ టి పర్వతాలు, ఏఈ గుణాకర్, మల్లేష్,స్ఫూర్తి, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్స్, సానిటేషన్ సిబ్బంది, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

▸▸ మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్దన్ రెడ్డి

▸▸ ఆరుట్లలో స్కై ఫైవ్ ఫొటో స్టూడియో ప్రారంభం

**మంచాల, మేజర్ న్యూస్ (మే 31) :**
ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువతత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో బైకని శ్రీకాంత్ యాదవ్ ఏర్పాటు చేసిన స్కై ఫైవ్ ఫొటో స్టూడియోను స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొంగర విష్ణువర్దన్ రెడ్డి మాట్లాడుతూ..

యువత ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురుచూడకుండా నైపుణ్యత కలిగిన రంగంలో స్వయం ఉపాధిని ఎంచుకొని తమతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు లోనూ కాకుండా ఏదైనా ఒక రంగంలో ఉన్నతంగా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, గ్రామస్థులు మాద్గుల కృష్ణ, మార సురేష్, ఎన్నిదుల సురేష్, వస్పరి కుమార్, దాసరమోని రమేష్, చెరుకు నర్సింహ, కంబాలపల్లి బుగ్గరాములు, దాసరమోని అశోక్, బైకని జంగయ్య, ఐలయ్య, సిద్దగోని రమేష్, నూకం జంగయ్య, అరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆరుట్లలో స్కై ఫైవ్ ఫొటో స్టూడియోను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్దన్ రెడ్డి తదితరులు

# నూతన పద్దతులతో అధిక దిగుబడులు

–వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.శ్రీకృష్ణ, డా.ప్రియా



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 31) :** వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.శ్రీకృష్ణ, డా.ప్రియా అన్నారు. మండల పరిధిలోని చన్‌వెళ్లి, పామెన గ్రామంలో రంగారెడ్డి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం, కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్‌పై రైతులకు అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఒకే పంటకు బదులుగా వివిధ పంటలు సాగు చేస్తే నేల సారాన్ని కాపాడుకోవచ్చున్నారు. రైతులందరూ వ్యవసాయ శాస్త్రవేత్త సలహాలు, సూచనలు పాటించాలని, నూతన సాంకేతిక పద్దతులతో వ్యవసాయ చేస్తే అధిక దిగుబడి సాదించవచ్చున్నారు. ఈసదస్సులో మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్, ఉద్యానవనాధికారి కీర్తి, కృష్ణ, ఏఈవోలు రమ్య, స్వాతి, రైతులు తదితరులు ఉన్నారు.

# -తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం రైతులకు

# 50 శాతం సబ్సిడీపై జిలుగా విత్తనాల పంపిణీ...



: రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి

- 300 కింటల్లా పంపిణి.....
- మూడు రోజులలో సబ్సిడీపై జనుము విత్తనాల పంపిణీ
- తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి
- వ్యవసాయ అధికారి (ఏవో )కొమరయ్య

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 31:-** పట్టణంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో మండల పరిధిలోని రైతులకు తాండూర్ మండల వ్యవసాయాధికారి కుమరయ్య ఆధ్వర్యంలో జీలుగ విత్తనాలు పంపిణీ కార్యక్రమం. శనివారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ పాల్గొన్నారు రైతులకు జిలుగా బస్తాలను సబ్సిడీ పై రైతులకు అందించారు అనంతరం వారు మాట్లాడుతూ మండలానికి 3 వందల జీలుగ బస్తాలు వచ్చాయని, ఒక బస్తా 30 కిలోలు ఉంటుందని, రెండున్నర ఎకరాలకు సరిపోతుందన్నారు. ఈ విత్తనాలకు 30 కిలోల బస్తా రూపాయలు 4275 ఉండగా ప్రభుత్వం 50% శాతం సబ్సిడీతో ధర రూ 2,137 రూపాయలకు మాత్రమే రైతులకు అందించడం జరిగిందన్నారు. పచ్చి రొట్ట వాడకం ద్వారా భూసారం పెరగడమే కాకుండా నేలలో సూక్ష్మ జీవుల అభివృద్ధి జరిగి నేల గుల్లబారి పంటకు బలమైన వేరు వ్యవస్థ ఏర్పడి అధిక దిగుబ డులు వస్తాయని తెలిపారు. లితాండూర్ మండల వ్యవసాయ అధికారికొమురయ్య ఈ విత్తనాలకు 30 కిలోల బస్తాకి పూర్తి ధర 4,275 రూపాయలు ఉండగా ప్రభుత్వం 50% సబ్సిడీ తో కేవలం 2,137.50 రూపాయలకు మాత్రమే రైతులకు అందిస్తున్నదన్నారు. మండలానికి అనుకున్న పరిమాణం కంటే చాలా తక్కువ పరిమాణంలో జీలుగ విత్తనాలు రావడంజరిగిందన్నారు.

ఇందువలన అందరు రైతులకు పంపిణీ చేయలేక పోయాము అన్నారు. మండలానికి ఇంకా చాలా పరిమాణంలో జీలుగ విత్తనాలు అవసరం ఉందనిపై అధికారులను అభ్యర్థన చేయడం జరిగిందన్నారు 3 రోజులలో జనుము విత్తనాలు మండలానికి రావడం జరుగుతుంది అన్నారు. వాటిని జీలుగ ఇచ్చిన రైతులకు కాకుండా మండలంలో మిగిలిన రైతులకు పంపిణీ చేస్తామని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ లు శివకుమార్,శ్రావణ్ కుమార్, వంశీల, తాండూరు మండల రైతులు, పాల్గొన్నారు.

# అపరిశుభ్రంగా నీళ్లు....

# నిబంధనలకు చెల్లు

- అనుమతులు లేకుండానే వాటర్ ప్లాంట్లు ఏర్పాటు
- శుద్ధజలం పేరిట దోపిడీ
- పుట్టగొడుగుల్లా ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లు
- శుద్ధి చేయకనే అపరిశుభ్ర క్యాన్లలో సరఫరా
- రోజూ రూ.లక్షల్లో నీటి వ్యాపారం
- పట్టించుకోని ప్రజారోగ్య శాఖ అధికారులు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 31) :**
ప్రతీ జీవికి ప్రాణాధారం నీరు... నీరు లేనిదే జీవుల మనుగడ లేదు. తిండి లేకపోయినా దోసెడు నీళ్లు తాగి ప్రాణాలను దక్కించుకుంటాం. ప్రాణుల జీవనానికి అత్యంత ముఖ్యమైంది నీరు. దీన్నే కొందరు ఆసరాగా మార్చుకొని తాగునీటి అమ్మకంతో డబ్బు సంపాదిస్తున్నారు. అధిక ఆదాయం కోసం అడ్డదారులు వెతుకుతున్నారు. నిబంధనలను ఉల్లంఘించి కల్తీ నీటినే మినరల్ వాటర్‌గా అమ్ముతూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు.


ప్రభుత్వ అనుమతి లేకుండానే వాటర్ ప్లాంట్లు పెట్టి ప్యూరిఫైడ్, మినరల్ వాటర్ పేరిట మాయ చేస్తున్నారు. వారు సరఫరా చేస్తున్న నీటిని కొని తాగి అనేక మంది అనారోగ్యానికి గురవుతున్నారు. కొందరు వ్యాపారులు శుద్ధజలం పేరుతో జనాన్ని దోపిడీ చేస్తున్నారు. అయినా ప్రజలు శుద్ధజలంపైనే ఆసక్తి చూపుతున్నారు. ఖర్చు గురించి వెనుకాడకుండా ఆరోగ్యానికి ప్రాధాన్యత నిస్తున్నా రు. జనం మినరల్ వాటర్ పైనే మొగ్గుచూపుతున్నారు. ఇదే అదనుగా మినరల్ వాటర్ సరఫరా వ్యాపారం మేడ్చల్ పట్టణంతోపాటు మండలంలో జోరుగా కొనసాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. పేరు మినరల్ వాటర్, ప్యూరిఫైడ్ ప్లాంట్లే అయినా వాటిలో నిబంధనలు పాటించడం లేదు. తీపిదనం కోసం కెమికల్స్ వాడుతున్నా అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలో పుట్టగొడుగుల్లా ఉన్నాయి. తాగునీటి ప్లాంట్లకు సగానికి సగం అనుమతులు లేవు. పట్టణంతో పాటు మండలంలో నిత్యం లక్ష లీటర్ల ప్యూరిఫైడ్ వాటర్ వ్యాపారం జరుగుతోంది. 20 లీటర్ల డబ్బాలు రూ.25లు, అదే పరిమాణం గల చల్లని నీటి డబ్బాలు రూ.40కు అమ్ముతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా శుద్ధజలం పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్నా ప్రజారోగ్య, పురపాలక శాఖల అధికారులు పట్టించుకోవడం లేదు. ఇటు పంచాయతీ, అటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులూ తమ విధి కాదని ఊరకుంటున్నారు. నీటిలో ఫ్లోరైడ్, పీహెచ్, ఖనిజ లవణాలను శుద్ధి చేయాలి. మినరల్స్ పూర్తిగా తీసేయకూడదు. నీటిని నింపే ముందు డబ్బాలను శుభ్రం చేయాలి.

శుద్ధి చేసేటప్పుడు ఫైజర్ ఫిల్టరింగ్తో నీటిలో మలినాలు లేవని నిర్ధారణ అయ్యేంత వరకూ ప్రతి రెండు నిమిషాలకు ఒకసారి నీటిని పరీక్షించాలి. బాటిళ్లను బ్లీచింగ్ పౌడర్, లిక్విడ్ క్లోరిన్ కలిపిన నీటితో కడగాలి. నీటిలో ఫ్లోరైడ్ శాతం 1.0 మిల్లీ గ్రాముల లోపు ఉండాలి. అయితే పట్టణంలోని నీటి ప్లాంట్ల నిర్వాహకులు ఈ నిబంధనలను పాటించడం లేదు. నీటి ప్లాంట్ల నిర్వాహణపై సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్ పై చర్యలు తీసుకోవాలని పట్టణ, మండల ప్రజలు కోరుతున్నారు.



# బషీరాబాద్ ఎంపీడీవో పదవీ విరమణ సభ

**ముఖ్య అతిథిగా హాజరైన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి (BSR) , DRDO అధికారి శ్రీనివాస్.**



**బషీరాబాద్ మేజర్ న్యూస్ మే 31)**
బషీరాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీ శెట్టి రవికుమార్ పదవీ విరమణ సందర్భంగా ఘనమైన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, సహెూద్యోగులు, స్థానిక ప్రజలు హాజరై శ్రీ శెట్టి రవికుమార్ కి ఘనంగా సన్మానం చేశారు. ఆయన ప్రభుత్వ సేవల్లో చూపిన నిబద్ధత, సమర్థత, గ్రామీణాభివృద్ధి పట్ల ఉన్న సంకల్పం ప్రశంసనీయం. అని అన్నారు.ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ అధిక అధికారులు, జిల్లా పరిషత్ సభ్యులు, మాజీ సహెూద్యోగులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

# బషీరాబాద్ తహసిల్దార్‌గా బాధ్యత స్వీకరణ



తహసిల్దార్ షాహేదా బేగం

బషీరాబాద్ మేజర్ న్యూస్ మే 31): బషీరాబాద్ మండల నూతన తహసీల్దార్‌గా షాహేదా బేగం త శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన వై వెంకటేష్ బదిలీ అయ్యారు. షాహిదా బేగం, బషీరాబాద్ తహసీల్దార్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వహీదా ఖాతూన్



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (మే 31 ):**
చౌడాపూర్ నూతన తహసిల్దార్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ వహీదా ఖాతూన్‌కు స్వాగతం పలికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వెంకటయ్య గౌడ్,సలీం,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము,చెన్నయ్య,గోపాల్ నాయక్,యాదయ్య,మన్యం, గోపాల్,శ్రీను, రమేష్, శ్రీశైలం,మణికంఠ,శరత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రపంచ పొగాకు నిర్మూలన ర్యాలీ



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 31):** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్యాధికారి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ... పొగాకు తీసుకోవడం ద్వారా జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. పొగాకు అలవాటు కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ డీలర్ల వద్ద రైతులు
# తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలి

### ఏడిఏ శోభారాణి

**ఆమనగల్లు,మేజర్ న్యూస్ (మే 31) :** రైతులు ఫర్టిలైజర్స్ డీలర్ల వద్ద విత్తనాలు , ఎరువులు ,పురుగు మందులు కొనుగోలు చేస్తే వారి వద్ద నుండి రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలిని ఆమనగల్లు ఏ డి ఏ శోభారాణి సూచించారు. శనివారం పట్టణంలోని రైతు వేదికలో డివిజన్ స్థాయి డీలర్ల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ. డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల , మాడుగుల,మండలాల్లోని రైతులు విత్తనాల ఎంపికలో తగు జాగ్రత్తలు పాటించాలని విత్తనాలు కొన్న డీలర్ల వద్ద తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఆమనగల్లు వ్యవసాయ సహాయ సంచాలకురాలు శోభారాణి పేర్కొన్నారు .విత్తన డీలర్లు రైతులకు తప్పనిసరిగా అధికృత కంపెనీల నుంచి విత్తనాలు విక్రయించాలని వారికి విధిగా బిల్లులు ఇవ్వాలని వాటిపై రైతుల సంతకాలు తప్పనిసరిగా సేకరించాలని ఆమె సూచించారు. అదేవిధంగా బిల్ బుక్స్ స్టాక్ రిజిస్టర్స్ తప్పనిసరిగా మెయింటెనెన్స్ చేయాలని చెప్పారు. ఎవరైనా ఫర్టిలైజర్స్ దుకాణాల యజమానులు అలసత్వం వహిస్తే శాఖ పరమైనచర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు తహసిల్దార్ లలిత, మండల వ్యవసాయ




అధికారి శ్రీనివాస్ గౌడ్, కడ్తాల వ్యవసాయ అధికారిని శ్రీలత, మాడ్గుల వ్యవసాయ అధికారిని అరుణకుమారి, తలకొండపల్లి వ్యవసాయ అధికారిని రేణుక చక్రవర్తిని, ఆమనగల్లు టాస్క్ ఫోర్స్ ఎస్సై సీతారాం రెడ్డి, కడ్తాల్ ఎస్సై చంద్రశేఖర్, తలకొండపల్లి ఎస్సై నాగరాజు, మాడుగుల ఎస్సై శ్రీకాంత్ డివిజన్ స్థాయి డీలర్లు రైతులు పాల్గొన్నారు.




# ఆదర్శప్రాయురాలు అహల్యాబాయి

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 31):** హిందూ దర్మ పరిరక్షణ కోసం విరామంలేని పోరాటం చేసిన మరాఠా వీరనారి అహల్యాబాయి అందరికీ ఆదర్శప్రాయురాలన్నారు. శనివారం కేశంపేట మండల కేంద్రంలో బీజేవైఎం ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిది మల్తూంకార్ శివాజి హాజరై అహాల్యాబాయి 300 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బీజేవైఎం నాయకులతో కలసి ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం శత్రు రాజులను ఓడించి హిందూదర్మ పరిరక్షణ కోసం ఎంతో కృషిచేసిందన్నారు.కాశీ విశ్వనాథ ఆలయం, శ్రీశైలం, సోమనాథ్ వంటి ప్రముఖ దేవాలయాలతో పాటుగా మరో వంద దేవాలయాలను ఆమె పుననిర్మించారన్నారు. ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యార్ధం సత్రాలు, బోజన శాలలు ఏర్పాటుచేశారని, హైందవ దర్మానికి ఆమె చేసిన సేవలు మరువలేనివన్నారు. హిందూ దర్మం కోసం అంతగా శ్రమించిన ఆమె ఆశయాలను నెరవేర్చడం కోసం ప్రతి హిందువు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి ప్రధాన కార్యదర్శి నర్సింహ్మా, బ్రహ్మాచారి, నాయకులు రాజు, సందీప్, శివ, రాములు, శ్రీకాంత్, మల్లేష్, శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



అహల్యాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేవైఎం నాయకులు

# ఎమ్మెల్యేను కలిసిన బార్ అసోషియేషన్



ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న షాద్‌నగర్ బార్ అసోషియేషన్ సభ్యులు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 31): నూతనంగా ఎన్నికైన షాద్‌నగర్ న్యాయవాద బార్ అసోషియేషన్ సభ్యులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు పలు సమస్యల పరిష్కారానికి సంబందించి వినతి పత్రం అందించారు. షాద్‌నగర్ కోర్టు ఆవరణలో బీటి రోడ్డుతో పాటుగా అదనంగా మూడంతస్తుల భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని వారు కోరారు. బార్ అసోషియేషన్ వినతి మేరకు ఎమ్మెల్యే స్పందిస్తూ సంబందిత అధికారులకు ఫోన్ చేసి పనులకు సంబందించిన పూర్తి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే స్పందన పట్ల బార్ అసోషియేషన్ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అద్యక్షుడు నర్వ వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ అంతారరం నర్సింలు, లైబ్రరీ సెక్రటరీ బొమ్మగళ్ల రమేశ్, సభ్యులు శ్రీశైలం, విజయ్‌కుమార్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను సవరించాలి

### తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేష్

**మంచాల, మేజర్ న్యూస్ (మే 31)**



విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను ప్రభుత్వం సవరించాలని తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేష్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలని, అందుకు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని చెప్పిన అధికారులు ఉపాధ్యాయుల సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేకుండా చేయడం దారుణం అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఉపాద్యాయుడు ఉండేలా ప్రభుత్వం ఆలోచన చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక హెచ్ఎం ని నియమించాలన్నారు. 30 మంది లోపు విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు, 60 వరకు ఉంటే నలుగురు ఉపాధ్యాయులు ఉండేలా ప్రభుత్వ ఉత్తర్వులను సవరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్నప్పుడే ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం పెరిగి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తారని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితునికి అందజేసిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 31): మహేశ్వరం నియోజక వర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ సాయి కృపా నగర్ కాలనీ నివాసి జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఇటీవల ప్రమాదం జరిగి చెయ్యి విరిగిన నేపథ్యంలో ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటున్న బాధితుని మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సహకారంతో మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ కుటుంబ సభ్యులచే ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 25 వేల రూపాయల చెక్కు ను శుక్రవారం నాడు బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా పేదలు ప్రజల ఆపత్కాలంలో ఆదుకోవాలని ఆకాంక్షించే నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

## జై దంత వైద్యశాల ఉచిత శిబిరం ప్రారంభం

### మాజీ కార్పొరేటర్లతో పాటు మాజీ మేయర్ పారిజాత రెడ్డి




**బాలాపూర్ మేజర్ న్యూస్(మే 31):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బడంగ్ పేట్ లో గల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో జై దంత వైద్యశాల ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, డా. ప్రియాంక రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 3 నెలల సన్న బియ్యం ఒకేసారి పంపిణి

● మూడు మాసాలకు కలిపి 16,518 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయుటకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి ● జిల్లా రేషన్ కార్డు దారులందరూ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలి ● జిల్లా కలెక్టర్ ప్రతీక్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( మే 31 ): వికారాబాద్ జిల్లా నందు 588 రేషన్ షాపుల ద్వారా 2,51,097 తెల్ల రేషన్ కార్డుదారులకు అనగా 8,97,270 మందికి ప్రతి నెల 5,843 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం గత ఉగాది పండుగ పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మరి ముఖ్యంగా కార్డుదారులందరికీ తెలియచేయటం ఏమనగా మన రాష్ట్రంలో అత్యధిక వర్షపాతములు ఉన్నవని కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి కార్డుదారులు ఇబ్బంది పడకూడదని ఒక్కసారిగా (3) నెలల అనగా జూన్, జూలై మరియు ఆగస్టు మాసమునకు కలిపి 16,518 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయుటకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. వికారాబాద్ జిల్లా రేషన్ కార్డు దారులందరూ ఈ అవకాశమును ఉపయోగించుకొనగలరని తెలిపారు. అంతే కాకుండా, మన వికారాబాద్ జిల్లా నందు లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును కొనాలని సంకల్పించి 128 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ఇప్పటివరకు రైతుల నుంచి 67,250 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును సేకరించి 104 కోట్ల రూపాయలు రైతులకు ఖాతాలో నేరుగా జమ చేయడం జరిగింది. ఇంకా సుమారుగా 20,000 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నాము. గత సంవత్సరం, ఈ రోజు నాటికి సుమారు 37000 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడం జరిగింది. ఈ రబీ సీజన్‌లో నేటికీ గత సంవత్సరం కన్నా సుమారు రెండింతలు ధాన్యం జిల్లాలో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 24.70 లక్షల గోన సంచులను, సరిపడా కవర్లను వగైరాలను అన్ని వరి ధాన్యము కేంద్రాలలో ఉంచడం జరిగిందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు సజావుగా జరిగే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, వరి కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని మరియు ప్రభుత్వం చివరి వరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు.

# ధూమపానం మానేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి

○ సీనియర్ సివిల్ జడ్జ్, డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (మే31 ):** పొగతాగడం వల్ల గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని, ధూమపానం మానేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయని సీనియర్ సివిల్ జడ్జ్, డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని మెడికల్ కాలేజి కన్‌స్ట్రక్షన్ సైట్‌లో పని చేస్తున్న కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జ్, డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... పొగతాగడం వల్ల గుండెపోటు, స్ట్రోక్, ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుందన్నారు. ధూమపానం మానేసిన కొద్ది రోజుల్లోనే గుండె పనితీరు మెరుగుపడుతుందని, రక్తపోటు తగ్గుతుందని, ఊపిరితిత్తులు ఆరోగ్యంగా మారతాయని వైద్యులు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) 1987 నుండి ప్రతి సంవత్సరం మే 31 న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం. ధూమపానం మానేయడానికి వైద్యులు ఇచ్చే సూచనలు, సలహాలను పాటించాలని సూచించారు. అనంతరం కార్మికులందరితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన అంకిత సంస్థ ప్రతినిధులను అభినందించా రు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, లీగల్ ఎయిడ్ కాన్సిల్ అడ్వకెట్లు వెంకటేష్, రాములు, అడ్వకేట్ రాజశేఖర్, అంకిత సంస్థ ప్రతినిధులు ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల కోఆర్డినేటర్ సంజీవ్ రావు, సైట్ ఇంచార్జి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జ్ డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఎం. వెంకటేశ్వర్లు.



కార్మికులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జ్ డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఎం. వెంకటేశ్వర్లు.

## ఏకశీల నగర్ ప్లాట్ ఓనర్స్ పక్షాన కొట్లాడుతున్నందుకే ఈ తప్పుడు కేను - చెరుకు శివారెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 31) :** అన్యాయమై తున్న ఏకశీల నగర్ ఫ్లాట్ ఓనర్స్ తరుపున పోరాటం చేస్తుండాగిట్టని కొంత మంది వ్యక్తులు మొగుల య్యతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టించారని రియల్టర్ చెరుకు శివారెడ్డి వాపోయారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రె ముల ఏకశీల నగర్లోని తన నివాసం వద్ద శనివారం విలేకర్లతో మాట్లాడుతూ ప్లాట్ కొనుగోలు సమయంలో తనను సంప్రదిస్తే మొగులయ్య పక్షాని ఉన్నానని, కాని అవేవి పట్టించుకోకుండా మొగులయ్య తనను పలు విషయాలలో ఇబ్బందులకు గురిచేసిన సమయంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, పోలీస్ స్టేషన్‌లో కేసు ఉండగా ఇతని కులం పేరుతో దూషించాల్సిన అవసరం తనకు లేదని అన్నారు. మొగులయ్య కులం పేరుతో దూషించాడని పిర్యాదు చేయగానే పోలీసులు కనీస విచారణ లేకుండా ఎఫ్ఆర్ఐ చేయడం విచారకరమని, ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన నిజానిజాలు పోలీసు విచారణలో తేలుతాయని పేర్కొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల సేవలు మరువలేనివి

**ఐసీడీఎస్ సిపిడిఓ మెహరున్నీసా బేగం**



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 31):** గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ టీచర్లు పేద ప్రజలకు, చిన్నారులకు ప్రతి రోజూ అందిస్తున్న సేవలు మరువలేనివని ఐసీడీఎస్ సిపిడిఓ మెహరున్నీసా బేగం అన్నారు.శనివారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో పదవీ విరమణ చేసిన మండల పరిధిలోని చాపలగూడెం అంగన్వాడీ టీచర్ అంగడి వీరమణి, రాంరెడ్డి పల్లి అంగన్వాడీ టీచర్ నర్సమ్మ, లలిత భాయి,అంబాబాయి లకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 40 సంవత్సరాల పాటు సేవలను అందించి ఎంతోమంది చిన్నారులకు విద్య బుద్ధులు నేర్పి ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందన్నారు.వారు చేసిన సేవలు ఆయా గ్రామాల ప్రజలు,విద్యార్థులు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని తెలిపారు.

## శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**కంఠ మహేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 31) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా శనివారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు బాలగోని వెంకటేష్ గౌడ్, సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు బాలగోని చిన్న నర్సింహా గౌడ్, బోయపల్లి సత్తిరెడ్డి, బద్దం జగన్ మోహన్ రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, అబ్బవతి నర్సింహా, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మెట్టు నర్సింహా రెడ్డి, వేముల పరమేష్ గౌడ్, నల్లవెల్లి శేఖర్, ఆలయ కమిటీ చైర్మన్ యంజాల శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్ పేట్ నూతన తాసిల్దారుగా రవీందర్



మోమిన్ పేట్
మేజర్ న్యూస్ మే (31):
మోమిన్ పేట మండల తహసీల్దారుగా రవీందర్ శనివారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. మండలంలో తాసిల్దారుగా పనిచేస్తున్న మనోహర్ చక్రవర్తి బదిలీపైకుల్కచర్ల వెళ్లారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన తాసిల్దార్ మాటాడుతూ ప్రభుత్వం నూతనంగా తెచ్చిన భూభారతి ద్వారా రైతుల సమస్యలను తన పరిధిలో గల వాటిని పరిష్కరిం చెందుకు కృషి చేస్తానన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మోమిన్ పెట్ మేజర్ న్యూస్ మే (31):
మోమి న్ పేట్ మండల కేంద్రంలో విద్యుత్తు మరమ్మత్తుల కారణంగా ఆదివారం మోమిన్ పేట్‌లొ మధ్యాహ్నం2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశం తెలిపారు విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# పొగాకు వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది...

**పరిగి కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప**



ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న పరిగి కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ నాగుల శిల్ప.

పరిగి, మేజర్ న్యూస్ (మే 31). పొగాకు వాడటం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని పరిగి కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప అన్నారు. అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని ఇండస్ వ్యాలీ సుదీక్ష పాఠశాల ఆవరణలో ఇతర రాష్ట్ర భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పొగాకు వల్ల కలిగే ప్రమాదాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ధూమపానం వల్ల గొంతు క్యాన్సర్ గుండె జబ్బులు, ఊపిరితిత్తులు క్షయ వ్యాధి, బ్రెయిన్ స్ట్రోక్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంద న్నారు. ధూమపానం మానేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయన్నారు. ధూమపానం మానేసిన కొద్ది రోజుల్లోనే గుండె పనితీరు మెరుగుపడుతుందని, రక్తపోటు తగ్గుతుం దని, ఊపిరితిత్తులు ఆరోగ్యంగా మారతాయ న్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) 1987 నుండి ప్రతి సంవత్సరం మే 31 న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తుంద న్నారు. పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. ధూమపానం అలవాటు ఉన్నవారు మానేయాలని, అలవాటు లేనివారు భవిష్యత్తులో అలవాటు చేసుకోవద్దని సూచిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అడ్వకేట్లు గౌస్ పాషా, బార్ అసోసియేషన్ సెక్రటరీ గోపాల్ నాయక్, అడ్వకేట్లు రాము యాదవ్, కృష్ణయ్య, పాఠశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

✦ మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి ✦ సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హేమంతరావు ✦ ముగిసిన జనసేవాదళ్ శిక్షణ శిబిరం



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 31) : కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. చేవెళ్లలో ఆరు రోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి జనసేవాదళ్ శిక్షణ శిబిరం శనివారం ముగింపు సభ నిర్వహించారు. ఈసందర్భంగా జనసేవాదళ్ కార్యకర్తలు, సీపీఐ నాయకులతో చేవెళ్లలో ర్యాలీ నిర్వహించి శంకర్‌పల్లి చౌరస్తాలో సభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతి థిగా హాజరై సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ.... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దళితులపై, మైనార్టీలపై దాడులు పెరిగాయని, మతోన్మాద పేరుతో చలరేగిపోతు న్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వంలో పేదరికం పెరిగిందని, నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతు న్నారన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, రోజురోజుకు ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గుతుంటే దేశంలో మాత్రం భిన్నంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని, పరోక్షంగా ప్రజలపై పెనుభారం మోపుతుందన్నారు. పెరుగుతు న్న అధిక ధరలను వెంటనే తగ్గించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు కె.రామస్వామి, పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభులింగం, రామకృష్ణ, జనసేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్, కో కన్వీనర్ అనిల్‌కుమార్, మురళి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, నాయకులు మక్బుల్, సుభాన్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, అంజయ్య తదితరులు ఉన్నారు.




# నూతన విధానాలతో ముందుకు సాగాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (మే 31) విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు నూతన విధానాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెండు రోజుల పాటు సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్, విద్యా శాఖ సంయుక్తంగా ఎంఈఓ, సిహెచ్ఎం, డిఆర్పి, సెక్టోరల్ అధికారులకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎఫ్ఎల్ఎన్ కోసం జిల్లా వార్షిక ప్రణాళిక వర్క్ షాప్ కు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విచ్చేసి ఎఫ్ ఎల్ ఎన్ అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రాథమిక స్థాయిలోనే పాఠశాలల్లో చిన్నారులు అక్షరాలు, సంఖ్యలు సులభతరంగా గుర్తించే విధంగా విద్యాబోధన ఉండాలన్నారు. మండల స్థాయి ఉపాధ్యాయ, కాంప్లెక్స్ సమావేశాల్లో ఎప్పటి కప్పుడు వినూత్నంగా, సులభతరంగా అర్థమయ్యే విధంగా బోధన జరిగే విధంగా తర్ఫీదునివ్వాలని కలెక్టర్ తెలిపారు. ఆట, పాటలతో ఉపాధ్యాయులను అనుకరించే విధంగా విద్యాబోధన సాగించాలని ఆయన తెలిపారు. వర్క్ షాప్ లో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, సిఎస్ఎఫ్ ప్రాజెక్ట్ లీడ్ జెస్సా, ప్రాజెక్టు మేనేజర్ ఆయుషి, సిఎస్ఎఫ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో పది మంది తహసీల్దార్ల బదిలీ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 31): వికారాబాద్ జిల్లాలో శనివారం పది మంది తహసీల్దార్ లు బదిలీ అయ్యారు. దోమ తహసీల్దార్ పురుషోత్తం మర్పల్లికి, వెయిటింగ్ లో ఉన్న తహసీల్దార్ రవీందర్ ను మోమిన్పేటకు, మర్పల్లి తహసీల్దార్ మునీరోద్దీన్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇ సెక్షన్ సూపరింటెండెంట్గా బదిలీ అయ్యారు. వెయిటింగ్లో ఉన్న తహసీల్దార్ బుచ్చయ్యను నవాబుపేటకు, వెయిటింగ్లో ఉన్న తహసీల్దార్ వెంకటస్వామిని యాలాలకు, మోమిన్పేట తహసీల్దార్ మనోహార్ చక్రవర్తిని కులకచర్లకు బదిలీ అయ్యారు. అదేవిధంగా వెయిటింగ్లో ఉన్న వాహేదా ఖాతూమ్ ను చౌడాపూర్ కు, వెయిటింగ్ లో ఉన్న షాహేదాబేగంను బషీరాబాద్ కు, వికారాబాద్ ఆర్డీవో ఆఫీస్‌లో డిఎఒగా విధులు నిర్వహిస్తున్న గోవిందమ్మను దోమకు, కులకచర్ల తహసీల్దార్ మురళీధర్‌ను తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలోని డిఎఒగా బదిలీ అయ్యారు.

## పలు చెరువులను పరిశీలించిన హైడ్రా టీం...


◆ హైడ్రా అత్యవసర సేవలకొరకు 9000113667. సంప్రదించాలి ◆ పీర్జాదిగూడలో గూడెం చెరువును పరిశీలించిన హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్... ◆ రానున్న వర్షాకాలం దృష్ట్యా పలు ప్రాంతాల చెరువుల పరిశీలన.



**మేడిపల్లి మేజర్ న్యూస్ మే 31**రానున్న వర్షాకాలం దృష్ట్యా పలు ప్రాంతాల చెరువుల పరిశీలనలో భాగంగా శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేష న్ పరిధిలోని గూడెం చెరువును శనివారం హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్ పరిశీలించారు. చెరువులు, నాలాలు పరిస్థితి వాటి సామర్థ్యం, వర్షపు నీటి ప్రవాహం వంటివి స్థానికులను అడిగి తెలుసుకున్నా రు. వర్షాలు ముందుగానే రావడం వల్ల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా పీర్జాదిగూడ బోడుప్పల్ ఘట్ కేసర్ ప్రాంతాలకు స్పెషల్ హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా ప్రాంతాల చెరువులు నాలాలను పరిశీలించి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో హైడ్రా డిజిస్టర్ ఫోర్స్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథిగా చీఫ్ విప్ డా. మహేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(మే,31):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయ ఆవరణలో జూన్ 2న ప్రభుత్వ స్థాయిలో వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరం జరిగే సభలో ఆయన ప్రసంగిస్తారని, వివిధ శాఖలకు చెందిన విశిష్ట సేవలందించిన అధికారులకు, ఉద్యోగుల కు, ప్రజాప్రతినిధులకు అవార్డులు అందజేస్తారని వివరించారు. అవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రజలు, ప్రజాప్రతి నిధులు, సీనియర్ పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కలెక్టర్ గౌతం పిలుపునిచ్చారు.

## పేదల స్వంత ఇంటి ఆకాంక్షను నెరవేర్చే దిశగా

# అధికారులు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( మే 31 ): పేద కుటుంబానికి స్వంత ఇంటి ఆకాంక్షను నెరవేర్చే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులతో జిల్లా కలెక్టర్ జూమ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యటించి రిశీలించాలన్నారు. మొదటి విడతలో మంజూరు అయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందిన 45 రోజుల్లోపు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. ఇంటి నిర్మాణం 600 చదరపు గజాల లోపు ఉండాలనే విషయాన్ని లబ్ధిదారులకు సూచిస్తూ అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మిగిలిపోయిన మరమత్తు పనులను త్వరలో పూర్తి అయ్యేలా ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

జిల్లాలో గుర్తించిన 331 పాఠశాలల్లో మరమ్మతు పనులను పాఠశాలల పునఃప్రారంభం కంటే ముందుగానే పూర్తి చేయాలని అధికార సూచించారు.

**ప్రతి చెంచు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు: జిల్లా కలెక్టర్**

జిల్లాలోని 583 చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ఇంటి స్థలం లేనప్పటికీ చెంచు కుటుంబాలకు ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, హౌసింగ్ పిడి కృష్ణయ్య, డిపిఓ జయసుధ, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: డా. సీ. ఉమా గౌరీ

### ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి యూపీహెచ్సీలో అవగాహన కార్యక్రమం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(మే, 31):**
పొగాకు వాడకానికి వ్యతిరేకంగా సామూహిక చైతన్యం అత్యంత అవసరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరీ తెలిపారు. "పొగాకు రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి" అనే సందేశంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమం ప్రజల్లో చైతన్యం కలిగించిందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని కూకట్‌పల్లి యూపీహెచ్సీలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డా. సీ. ఉమా గౌరీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడి) ప్రోగ్రాం అధికారి డా. బి. మల్లేశ్వరి అధ్యక్షత వహించగా, యూపీహెచ్సీ వైద్యాధికారిణి డా. మమతా సమన్వయంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

**జనజాగరణతో ప్రారంభం**

పొగాకు వల్ల కలిగే ఆరోగ్యపరమైన ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుగా ఓ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యూపీహెచ్సీ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ప్రజలకు వివరించిన వైద్యాధికారులు - ఈ అలవాటు వలన తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, యువత అసలే దూరంగా ఉండాలని సూచించారు.
ఈ సందర్భంగా డా. సీ. ఉమా గౌరీ మాట్లాడుతూ.."పొగాకు అనేది ప్రాణాంతక అలవాటు. ఇది ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రధాన కారణాల్లో ఒకటి. దాని వాడకమే




**పొగాకు వల్ల జరిగే ప్రమాదాల పై అవగాహన ర్యాలీ..**

కాక, పరోక్షంగా ఎదురయ్యే పొగ వల్ల ఇతరుల ఆరోగ్యానికీ ముప్పు ఏర్పడుతుంది. యువత ఈ అలవాట్లకు బానిస కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలి. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం మన అందరి బాధ్యత" అని అన్నారు.
అనంతరం, డా. బి. మల్లేశ్వరి మాట్లాడుతూ..
"శుభ్రంగా శ్వాస తీసుకోండి, పచ్చగా కాలకాలం జీవించండి - ఈ రోజే పొగాకు మానేయండి" అంటూ నినాదాన్ని ప్రజలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమం చివర్లో వైద్యాధికారులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ సభ్యులు కలిసి "పొగాకు రహిత సమాజం కోసం" ప్రతిజ్ఞ చేశారు. యువతలో చైతన్యం తీసుకొచ్చేలా ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పలువురు వ్యాఖ్యానించారు.

# జూన్ 3 నుంచి భూభారతి సదస్సులు

### తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలకు అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ సూచనలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే 31):**
జూన్ 3 నుంచి 17వ తేదీ వరకు భూభారతి రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశపు మందిరంలో తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలకు ఆర్డీవో లతో కలిసి భూభారతి రెవెన్యూ సదస్సులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్, గ్రామస్థాయిలో జరిగే సదస్సులను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. రెవెన్యూ అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని, ప్రజలకు సమాచారం సమయానికి



రెవెన్యూ సదస్సులను ఉద్దేశించి అధికారులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్

అందించాలన్నారు. సద స్సులు జరిగే గ్రామాల్లో ఒక రోజు ముందుగానే ప్రజలకు సమాచారం ఇవ్వాలని, వారు తమ దరఖాస్తులు, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకో వాలని సూచించారు. అర్జీ ఫారాల్లో అంశాన్ని కోడ్ చేయడం తప్పనిసరి. కేట గిరీ వారీగా వర్గీకరించి వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. సదస్సులకు అవసరమైన వసతులు ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, స్టేషనరీ, త్రాగునీరు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని చెప్పారు. అవసరమైనంత సిబ్బందిని నియమించాలని, ప్రతి అర్జీలో భూవివరాలుసర్వే నంబర్, విస్తీర్ణం, సంక్రమణ రకం తప్పకుండా నమోదు చేయాలని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌లో భూమికి సంబంధించిన సమాచారం ఉందో లేదో ముందుగా పరిశీలించాలన్నారు. అవసరమైతే నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేయాలి. అర్జీలకు రశీదులు ఇవ్వడం తప్పనిసరి. ప్రతి రోజూ సాయంత్రానికి దరఖాస్తులపై నివేదిక సమర్పించాలి. ఆక్రమిత ప్రభుత్వ భూములను గుర్తించి, సంబంధిత రికార్డులను సవరించే చర్యలు తీసుకోవాలి అని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సదస్సుల నిర్వహణలో ఏవైనా సందేహాలుంటే సంబంధిత ఆర్డీఓలను సంప్రదించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాశ్, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 3 నుండి పది అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు - జిల్లా కలెక్టర్ ప్రతీక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( మే 31 ): పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3 వ తేది నుండి 13 వ తేది వరకు జరుగుతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 20 పరీక్ష కేంద్రాలలో 5203 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాబోతున్నారన్నారు. 20 మంది చీఫ్ సూపరిం టెండెంట్‌లు 20 మంది డిపార్ట్మెంట్ అధికారులను మరియు 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా స్థాయిలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పరీక్షలకు సంబంధించిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్ ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి అన్నిశాఖలు సమన్వయంతో పని చేయాలని ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్షలు నిర్వహించే సిబ్బంది ఎవరైనా చీఫ్ సూపర్డెంట్ గాని డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ కానీ ఇన్విజిలేటర్స్ గాని ఎట్టి పరిస్థితుల్లో సెల్ఫోన్ తీసుకువెళ్లడానికి వీల్లేదని అదేవిధంగా ఎలాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెస్ తీసుకెళ్ళరాదని పరీక్ష సెంటర్ల పరిసరాలలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని 144 సెక్షన్ విధించాలని వైద్యశాఖ ప్రతి పరీక్ష కేంద్రంలో మెడికల్ కిట్ తో పాటు ఒక ANM ను నియమించాలని పోలీస్ శాఖ తగిన బందోబస్తు సౌకర్యం కల్పించాలని అదేవిధంగా పరీక్ష పరిసరాలలో ఎలాంటి శాంతి భద్రతల సమస్య లేకుండా చూడాలని కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. పరీక్ష సిబ్బంది ఎవరైనా సెల్ ఫోన్ తీసుకెళ్లినట్లయితే వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. పరీక్షల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, పరీక్షలకు అలాగే కావలసిన ప్రశ్న పత్రాలు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో భద్రపరచడం జరిగిందని, పరీక్షలు ఎలాంటి పొరపాటు లేకుండా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఘ్యామియగూడ భూములు పేదలకు పంచాలి

- ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ
- 4272 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించాలి
- నాటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి నేడు ఎందుకు ఈ భూములు మరిచాడో ?
- బడా బాబులు ఈ భూములపై కబ్జాకు కన్నేశారు



శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 31) : శంషాబాద్ మండల పరిధిలోని ఘ్యామియగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 4లో వున్న 427 ఎకరాల ప్రభుత్వ భూమిని భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుపేదలకు తలా రెండెకరాల చొప్పున పెంచాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎందుకంటే ఈ భూమిని పేదలకు పంపిణీ చేయాలని గతంలోనే ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో వున్న నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బడా బాబుల చేతులో కబ్జాకు గురైవౌతుందని నాడు టీడీపీ శ్రేణులతో కలిసి ఘ్యామియగూడ రెవెన్యూ భూములు సందర్శించి ఈ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అందుకే భూమిలేని నిరుపేదలకు భూములు పంపిణీ చేయాలని నాడు డిమాండ్ చేయలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘ్యామియగూడని ఎందుకు మరిచాడో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ డిమాండ్ బట్టి ఈ భూములు 4,272 కోట్ల రూపాయల విలువ వుంటుందని అన్నారు. కొంతమంది పెద్దలు ధనవంతులు బడా పలుకుబడి ఉన్న వ్యక్తులు కబ్జా దారులతో కలిసి ఈ భూములు కాజేసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. వెంటనే ఈ భూములను రెవెన్యూ అధికారులతో విచారణ జరిపి అన్యాక్రాంతం కాకుండా చుట్టు పక్కల గ్రామాల భూమిలేని ఎస్సీ ఎస్టీ బీసీ నిరుపేదలకు పంపిణీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పేదల పెన్నిధిగా గుర్తింపు వుంటుందని ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ అన్నారు.